# :: “ సుందరకొండ పఠనం ” - శ్రీ అన్నమాచార్య సంకీర్తనమ్ :: 04.11.2020

**01.** పల్లవి : దేవదేవం భజే దివ్య ప్రభావం ।
రావణాసురవైరి రణ పుంగవం ॥ ॥ దేవదేవం ॥

**02.** చరణం : రాజవర శేఖరం రవికుల సుధాకరం ।
ఆజానుబాహుం నీలాభ్రకాయం ।
రాజారి కోదండ రాజ దీక్షాగురుం ।
రాజీవలోచనం రామచంద్రం ॥ ॥ దేవదేవం ॥

**03.** చరణం : నీలజీమూత సన్నిభ శరీరం ఘన వి- ।
శాల వక్షం విమల జలజనాభం ।
తాలాహినగహరం ధర్మ సంస్థాపనం ।
భూలలనాధిపం భోగిశయనం ॥ ॥ దేవదేవం ॥

**04.** చరణం : పంకజాసన వినుత పరమ నారాయణం ।
శంకరార్జిత జనకచాప దళనం ।
లంకా విశోషణం లాలిత విభీషణం ।
వేంకటేశం సాధు విబుధ వినుతం ॥ ॥ దేవదేవం ॥

\- - -